MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



GHMC
hmda Growing Global
TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

గురువారం 6-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# నక్షభాటకు నామాలు
# కబ్జాకు ప్రయత్నాలు

నాది అంటే నాది అంటూ ప్రభుత్వ భూమికి పంగనామాలు..


రెండు వర్గాల పోరుతో రచ్చకెక్కిన పంచాయతీ..

కాసింత గోడకే గొడవ పెట్టి, నేడు ఏకంగా నక్షకు అడ్డం.. ప్రభుత్వ ఉద్యోగి సైతం కబ్జాకు యత్నం..

హైదరాబాద్ లోనే హైడ్రానా.. పల్లెల పరిస్థితి ప్రశ్నార్థకమేనా..!?

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-**

నక్షబాటను కబ్జా చెయ్యడమే కాకుండా, నాదంటే నాది అంటూ రెండు వర్గాలు కొట్టుకుంటున్న ఘటన మర్రిగూడలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని శాలివాహన కళాశాల ఎదురుగా, బుధవారం కొంతమంది వర్గాలుగా మారి ప్రభుత్వ నక్షను కబ్జా చేసే ప్రయత్నం చేశారు..! ఇంతకు ముందు నక్షకు అంచు తగిలితేనే రచ్చ చేసిన నాయకులు, నేడు ఏకంగా అడ్డంగా కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారు.!? కోర్టులు, అధికారులు అంటూ కట్టడాని నిలిపిన నేతలే నేడు, నక్షకు అడ్డంగా సిమెంట్ పలకలు వెయ్యడానికి పూనుకున్నారు..!? ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులని గమనించిన, సదరు వ్యక్తులు ఈ దుస్సాహసానికి ఒడిగట్టారని చర్చ కొనసాగుతుంది..!? ఇప్పటికి



# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

- శివనామస్మరణతో మారుమోగుతున్న ఆలయాలు
- ఆధ్యాత్మికంగా మారిన శివకేశవ ఆలయం



5లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- రెండేళ్ల పాలనలో అవినీతి విలయ తాండవం చేస్తుంది
- ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్‌కు దిమ్మ తిరిగే జవాబు ఖాయం
- మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

8లో

# బజార్ హత్నూర్ ఇంటింటింటా తులసి పూజ.



**బజార్ హత్నూర్, (క్రైమ్ మిర్రర్):** బజార్ హత్నూర్ మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంటింటా తులసి పూజలు చేసి మంగళహారతులు పట్టారు. ఈపండుగ రోజు ఉదయం పూటనే ప్రజలు ఇళ్లను శుభ్రం చేసి దర్వాజాల కు మామిడి ఆకుల తోరణాలు , బంతి పూలతో మాలలు కట్టి వాకిళ్ల ముందర చక్కని ముగ్గులు వేశారు. జొన్న కర్రలు, ఉసిరి కాయలు, కొమ్మ లని తీసుకొని వచ్చి ఇంటి ముందర ఉన్నారు తులసి మాతను అలంకరణ చేశారు. తులసి పూజలు భక్తి శ్రద్ధలతో చేశారు. ఇంటిలోపల కొంత మంది వారి పెద్దల పేరుతో పీఠం తయారు చేసి కొత్త బట్టలు ఎక్కిస్తారు.ఈ రకంగా పూర్వికులను గుర్తుకు తెచ్చుకొని వారి ఆశీస్సులు పొందుతారు. కార్తీక దీపాలు వెలిగిస్తారు. పిండి వంటలు చేసుకొని తులసి మాతకు, పెద్దలకు నైవేద్యం సమర్పిస్తారు.నోములు ఉన్నవారునిష్ఠతో పండుగ జరుపుతారు. బంధువులు, మిత్రులకు ఇళ్లలోకి పిలుచుకొని విందు భోజనాలు సమర్పించి సంతోషం వ్యక్తం చేస్తారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ ఆలయంలో ఆకాశదీపం



**ఖానాపూర్ (క్రైమ్ మిర్రర్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా పవిత్ర ఉత్తరవాహిని గౌతమి గోదావరి ప్రాంతాన అతి పురాతనమైన శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ మహాదేవ ఆలయంలో బుధవారం కార్తీకదీపాలతో పాటు ధ్వజస్తంభానికి అత్యంత భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణతో ఆకాశ దీపాన్ని ఆలయ అర్చకులు కీర్తి రాఘవ శర్మ ఆధ్వర్యంలో అధిరోహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆకాశ దీప దర్శనాన్ని చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు అనంతరం కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులువత్తులు వెలిగించారు

# నక్షభూటకు నామాలు.. కబ్జాకు ప్రయత్నాలు.

మండలంలో ప్రభుత్వ భూమి కనపడితే పాగా వేసే, భూ కబ్జా కోరుల నడుమ, నక్ష కనుమరుగవుతుంది.. గతంలో తహసీల్దార్ గా విధులు నిర్వహించిన దేశ్యా నాయక్ పిరియడ్ లో, కబ్జాకు చెక్ పెట్టారు అధికారులు. ప్రస్తుతం శాలివాహన కళాశాలలో వైన్స్ పెట్టే ఆలోచనలో ఉన్నందున, ఇదే అదునని భావించిన వ్యక్తులు ఉదయాన్నే కబ్జా చెయ్యడానికి పనిగట్టుకున్నారు..!? వ్యవసాయ భూములను కలుపుకొని ఉన్న ఈ నక్ష, వర్షపు నీటిని ఇదే మార్గం గుండా బయటికి పంపే, కాలువగా ఈ నక్షకు నానుడి..! ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా, అధికారులు మారినా కబ్జాలను మాత్రం నియంత్రించే ప్రయత్నం చెయ్యడం లేదు. కబ్జా చేసే వారికి ఉన్న ఆధారాలు ఏంటనేది, వారు కబ్జా చెయ్యడానికి ఉన్న ఉత్తర్వులు ఏంటనేది తెలియాల్సి ఉంది.!? ప్రభుత్వ కార్యాలయాలకు సెలవని గుర్తించిన, మరో ప్రభుత్వ అధికారి ఈ కబ్జాలో పాలుపంచుకోవడంపై సర్వత్రా విమర్శలకు దారి తీస్తుంది.!? హైదరాబాద్ లోనే హైడ్రానా పల్లెల్లో పని చెయ్యవా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కండ్ల ముందే కనుమరుగు అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.. పూర్తి విశ్లేషణతో, ఆధారాలతో మరో క్రైమ్ మిర్రర్ సంచిక ద్వారా మీ ముందుకు.

# బాసరలో వైభవంగాకార్తీక పౌర్ణమి ఉత్సవాలు

✦ఆధ్యాత్మిక శోభతో మెరిసిన గోదావరి తీరం

✦జ్ఞాన సరస్వతీ అమ్మవారి దర్శనంతో పులకించిన భక్తులు

✦ఉత్సవాలల్లో పాల్గొన్న కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు మరియు జిల్లా ఎస్పీ జానకి షర్మిల


**నిర్మల్ (క్రైమ్ మిర్రర్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా బాసర గోదావరి తీర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కాంతిమంతంగా మారింది. వేలాదిమంది భక్తులు తెల్లవారుజాము నుంచే గోదావరిలో స్నానం చేసి, బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు.రాత్రి నిర్వహించిన గంగా హారతి, జ్వాలాతోరణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు, వైదిక బృందం వేదమంత్రాలతో గోదావరి తీరాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు ఉత్సవాలలో పాల్గొని గంగా హారతికి హాజరయ్యారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. గోదావరి తీరమంతా దీపాల కాంతులతో నిండిపోగా, భక్తుల



భజనలు, హారతుల నినాదాలతో బాసర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏ ఎస్ పి లు అవినాష్ కుమార్, రాజేష్ మీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి త్రులను ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని ప్రభుత్వ ఆసుప త్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధి కారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం క్యాంపు కార్యాల యంలో ఆరో గ్య శాఖ, వైద్యాధికారులతో స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ పట్టణాలతో పాటు గ్రామీ ణ, మారుమూల ప్రాంతాల్లో ప్ర జలకు నాణ్యమైన ఆరోగ్య సే వలు అందేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. ఉట్నూ ర్, బోథ్, బేల, గాదిగూడవంటి దూర ప్రాంతాల మహిళలు, ముఖ్యంగా గర్భిణీలు మెరుగై న వైద్యసేవల కోసం రిమ్స్ ఆ సుపత్రికి తరలించే సౌకర్యం క ల్పించాలని సూచించారు. జిల్లాలో ఐరన్ లోపం, అనీ మియాతో బాధపడుతున్న మహి ళలకు ప్రత్యేక వైద్యపరీక్షలు, చికిత్సలు అందించాలని సూ చిస్తూ, ఈ కార్యక్రమంపై ఆశా, ఏఎన్ఎమ్, అంగన్‌వాడీ సి బ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించా రు. అలాగే జిల్లాలో నమోదైన నవజాత శిశు మరణాలపై స మగ్ర విశ్లేషణ జరపాలని ఆయ న సూచించారు. తల్లుల పోష కాహారం లోపం, గర్భధారణ సమయంలో అవసరమైన వైద్యపరీక్షలు చేయించు కోక పోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సమయానికి చికిత్స అందకపోవడం వంటి కారణాల వల్ల తక్కువ బరువు తో పుట్టిన శిశువుల సంఖ్య పె రుగుతోందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య, శిశు సం క్షే మ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవా లని ఆదేశించిన కలెక్టర్, ప్రతి పీహెచ్‌సీ, సబ్‌సెంటర్ స్థాయి లో తల్లుల ఆరోగ్య స్థితి, హీ మోగ్లోబిన్ స్థాయిలు, ఆ హా రపు అలవాట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ వాడకం, పోషకాహార పంపిణీ వంటి అంశాలను స మీక్షించి హై రిస్క్ కేసుల జాబి తా సిద్ధం చేయాలని సూచిం చారు. ప్రతి గర్భిణీ తల్లిని గు ర్తించి, సమయానికి వైద్యపరీ క్షలు చేయించుకోవడం, సరైన పోషకాహారం అందించడం వం టి విషయాల్లో సిబ్బంది చురు కుగా వ్యవహరించాలని సూ చించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్, వైద్యులు అనం త్ రావు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో ఏ పేద వాడికి మేలు జరగలేదు



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచా రంలో ఎంపీ జి నగేష్

**ఆదిలాబాద్(క్రైమ్ మిర్రర్):** సాధ్యంకాని హామీలిచ్చి అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్ర భుత్వం వల్ల ఏ పేద ప్రజలకు మేలు జరగలేదని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం న గేష్ అన్నారు. కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలను నమ్మి 79 సం. లు వృధా చేసుకున్న ప్రజలు ఈ సారి బిజెపి కి అవకాశం క ల్పించి నరేంద్ర మోడి నాయ క త్వాన్ని, కిషన్ రెడ్డి నాయక త్వాన్ని బల పర్చాలని అన్నా రు. ఈ ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వ హిస్తు బిజెపి పార్టీ అభ్యర్థి దీప క్ రెడ్డి కి గెలిపించాలని కోరా రు.



# గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా పందుల యాదగిరి గౌడ్**

**ప్రధాన కార్యదర్శిగా నీళ్ల రాజు గౌడ్**



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గౌడ సంఘ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా మొగుదాల సత్తయ్య గౌడ్ , పాలకుర్ల యాదయ్య గౌడ్ , బద్దం యాదయ్య గౌడ్, అధ్యక్షుడిగా పందుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా నీళ్ల రాజు, ఉపాధ్యక్షులుగా పెద్దగోని విష్ణు, కోశాధికారిగా వీరమల్ల జంగయ్య, సహాయ కార్యదర్శిగా పట్నం బాలకృష్ణ, ప్రచార కార్యదర్శిగా కొండ నవీన్, కార్యవర్గ సభ్యులుగా పాలకుర్ల శ్రీను,మారగొని స్వామి, ఐటిపాముల అంజయ్య, నీళ్ల శ్రీశైలం, బద్దం యాదయ్య, దూసరి నారాయణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి గౌడ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు గౌడ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ పెద్దలు వీరమల్ల యాదయ్య నీళ్ళ గాలయ్య, బద్దం బాలరాజు, మాధగొని బాలరాజు, పల్లె రాములు , కొండ రవి పాలకూర్ల స్వామి రాపర్తి కరుణాకర్ కొండ సత్తయ్య గునిగంటి బాలరాజ్ బండారు యాదయ్య గునిగంటి రాజు సురిగి శ్రీశైలం, పల్లె ఆనంద్ పెద్దగోని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

**హైదరాబాద్( క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని పలువురు వక్తలు అన్నారు. ఈ సంఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ లో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చిర్రా శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాప్తంగా 30వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే




కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని, అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని, రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ నాయకులు పాండురంగారావు, బొల్లం శ్రీనివాస్, నాగవాణి, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ గెలుపు కాయం

**నల్లగొండ నుండి సైకిల్ యాత్ర చేపట్టిన మైనార్టీ నేత**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ముస్లిం మైనార్టీ నాయకుడు సయ్యద్ అబ్రాద్ రహేమద్ అస్రి సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ యాత్ర బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం ఖాయమని పేర్కొన్నారు.నల్లగొండ పట్టణంలోని మసీదులో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, సయ్యద్ అబ్రాద్ రహేమద్ అస్రి నల్లగొండ నుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం దిశగా తన సైకిల్ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ యాత్ర గెలుపు కాయమయ్యే వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి మార్గం మధ్యలో ఆయన కనిపించగా కెమరా లో బందించి, ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం. వారి గెలుపు



కోసం ఈ సైకిల్ యాత్రపై ప్రచారం గెలుపొందే వరకు ఉంటుందన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసిందని సయ్యద్ అబ్రాద్ రహేమద్ అస్రి ధ్వజమెత్తారు.హామీలు ఎండబెట్టి, మళ్లీ ప్రజలను ఉప ఎన్నికల పేరుతో మభ్యపెడుతున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెద్దేవ చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపుతోనే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటుతుందని ఆయన సవాలు విసిరారు.



# రైతులను ఆదుకోవాలి..!

**బిజెపి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ నరేందర్ రెడ్డి.**

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** అకాల వర్షాలు కురవడంతో పంటలు నష్టపోయాయని వెంటనే రైతులను ఆదుకొని నష్టపరిహారాన్ని చెల్లించాలని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలు కురవడంతో ఆయన క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో పంటలు నష్టపోయిన వారిని వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు అందించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే రైతులకు కొంతవరకు మేలు జరిగేదని పేర్కొన్నారు.ఇప్పుడు ఈ అకాల వర్షాలకు రైతులు మరింత నష్టపోయిఅప్పుల బాధలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని వెంటనే రైతుబంధును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జనకళ్యాణ్ దివాస్ ను విజయవంతం చేయాలి

**తగరం సుభాష్ చంద్రబోస్**




**చౌటుప్పల్. నవంబర్ 05. క్రైమ్ మిర్రర్:** బీఎస్పీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన జనకళ్యాణ్ దివాస్ ను విజయవంతం చేయాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... శతాబ్ద కాలంగా బహుజనులు మానవ హక్కులకు నోచుకోకుండా జంతువుల కంటే హీనంగా బ్రతుకులు వెళ్ళదీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కాలంలోనే మహాత్మా జ్యోతిబా పూలే నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగా ఏర్పడిన రాజ్యాంగం వల్ల మాత్రమే బహుజన ప్రజలు లబ్ది పొందుతున్నారన్నారు. ప్రస్తుతం రాజ్యాంగం ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉందని, బహుజనులు మేల్కొని మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు. రాజ్యాంగ రక్షణే ధ్యేయంగా బిఎస్పీ పార్టీ పోరాడుతుందన్నారు. బీఎస్పీ పార్టీ బలోపేతం కావడం, ఆర్థికంగా పుంజుకోవడమే లక్ష్యంగా జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి విరాళాల సేకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు బీఎస్పీ పార్టీ బలోపేతానికి విరాళాలు అందజేయాలని కోరారు.



# నంచర్ల రామాలయంలో కార్తీక పౌర్ణమి పూజలు

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలోని ప్రాచీన రామాయణంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. భక్తులు ఆలయ ఆవరణంలోని రావి ఉసిరి చెట్ల కింద దీపారాధన చేశారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్, మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సాయిల్ల తిరుపతి, కార్యదర్శి కడారి జనార్ధన్, ఆలయ కమిటీ చైర్మన్ బండి వెంకన్న, ప్రధాన కార్యదర్శి మంత్రి హరిగోపాల్, సభ్యులు కోల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో లో కాంస్య పథకాలు సాధించిన విశాల భారతి విద్యార్థులు

**చౌటుప్పల్. నవంబర్ 5. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని విశాల భారతి పాఠశాల విద్యార్థులు ఈనెల 4 మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నల్గొండ లోని ఎలిమినేటి మాధవరెడ్డి పోలీస్ ఆడిటోరియంలో జరిగిన 69 వ ఇంటర్ డిస్టిక్ రాష్ట్ర స్థాయి తైక్వాండో అండర్ 17 విభాగంలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని కాంస్య పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కోడెల ఆంజనేయులు తెలిపారు. తైక్వాండలో ఒంటెద్దు అక్షర, వినయ్ శంకర్ లు కాంస్య పతకంలు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, కోచ్ శివ సాయి ని పాఠశాల కరస్పాండెంట్ లు వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ కోడెల ఆంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



# శివ నామస్మరణతో మారుమోగిన చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం

**శంకర్‌పల్లి: నవంబర్ 05:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన కోరిన కోరికలు తీర్చే మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం గం. 2 నుంచి స్వామి వారికి భక్తులు అర్చకులు సాయి శివ, ప్రమోద్, వీరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శివ నామస్మరణతో ఆలయం మార్మోగింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెట్టడంతో ఆలయ నిర్వాహకులు అభిషేకాలు రద్దుచేసి, భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ఆవరణలో గల క్షేత్ర పాలకుడు కాల భైరవుడి ముందు గల కోర్కెలు తీర్చే రాయి వద్ద కూడా రాయిని ముట్టుకోవడానికి భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. శివలింగాన్ని సుమారు 20వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా



సీఐ శ్రీనివాస్ గౌడ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సమరం రెడ్డి, ఎస్సైలు శ్రీశైలం, మంజుల, పద్మ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

## సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబర్ 5:** గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, శుభ్రత, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామపంచాయతీ కార్మికులు కీలకపాత్ర వహిస్తున్నప్పటికీ, ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడంలేదని తీవ్ర విమర్శలు చేశారు. వారితో వెట్టి చాకిరిలా పని చేయించుకుంటున్నారని, కనీస సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలని, కార్మికులకు గౌరవం కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మిక హక్కుల కోసం ఉద్యమాలు తప్పనిసరి పాలకులు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని ఆచరణలో పెట్టకుండా రోజంతా పనిలో నిమగ్నం చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయడంతో పాటు పని భద్రతను కూడా కల్పించాలని



డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగితే బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అధికారులు, స్థానిక సంస్థలు నిర్లక్ష్యం చేస్తే ఐక్యంగా పోరాటాలు చేయాలని కార్మికులను పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్ కొత్త కమిటీ ఎన్నిక జరిగింది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, నాయకులు జిల్లా సైదులు, మంద అనుకు, బుచ్చయ్య, శ్రీనివాస్రెడ్డి, దుర్గయ్య, నిమ్మలకోటి సైదులు, రవి, కోటయ్య, శ్రీను, మంద ఏసు, శివ, వీరయ్య, వెంకయ్య, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల ప్రారంభం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ లో గడ్డం ఎంక్లేవ్ ఫేస్ 2 కాలనీలోని రోడ్ నంబర్ 1,2,3,4 లలో ప్రజా ప్రభుత్వంలో మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి శాంక్షన్ చేసిన రోడ్ల పెండింగ్ పనులు ప్రారంభించడం జరిగింది. దీనికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మునిసిపల్ కమిషనర్ సరస్వతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గడ్డం ఎంక్లేవ్ ఫేస్ -2 కాలనీ అధ్యక్షులు నర్సింహా గౌడ్, జనరల్ సెక్రటరీ రాజు, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి, సభ్యులు శ్రీనివాసులు, జంగారెడ్డి, శ్రీనన్న, సుమన్, మహిళాలు స్వరూప, జ్యోతి, పావని, స్వాతి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవు




**కోదాడ నవంబర్ 05 ( క్రైమ్ మిర్రర్ ):** మితిమీరిన వేగమే ప్రమాదాలకు కారణమవుతుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని లారీ ఆఫీస్ వద్ద డీసీఎం డ్రైవర్లకు రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ గురించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు వాహన డ్రైవర్లు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, వాహనాలు కండిషన్ లో ఉంచుకోవాలని, క్రాసింగ్ ఓవర్ టెక్ చేసే సమయంలో వెనక ముందు చూసుకుని వాహనాలను గమనించాలని వాహనదారులకు ఎస్సై సూచించారు. విశ్రాంతి లేకుండా,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వాహనదారులను హెచ్చరించారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:మహాదేవ్ పూర్ మండలంలోని అన్నీ గ్రామాల్లో కార్తిక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి మంగళవాయిద్యసేవ, ఉత్సిష్టగణపతికి హరిద్రాకుంకుమా విలేపన అభిషేకం, రుద్రేవ్వరస్వామికి అఘోరపశుపత ఏకాదశ రుద్రాభిషేకం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. శివ కేశవ ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు మహాదేవపూర్ మండలంలోని సూరారం శివకేశవ ఆలయంలో కార్థిక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుమారు ఐదు వందల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అర్చకులు మంగళ సత్యనారాయణ చారి తెలిపారు. ఉసిరిక, తులసీ, మారేడు, వృక్షాల కింద మహిళలు ముగ్గులు వేసి తమ కోరికలు నెరవేర్చాలని దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మహిళలందరూ సాముహిక దీపారాధన చేసి కార్తీక పౌర్ణమి వేడుకలను కన్నుల పండగ నిర్వహించారు. కాళేశ్వరానికి పోటెత్తిన భక్తజనం..కాళేశ్వరంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనానికి భక్తులు



పోటెత్తారు. తెల్లవారుజాము నుండే గోదావరి నదిలో పుణ్య స్థానాలు ఆచరించి ముక్తేశ్వర స్వామి దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. క్యూలైన్లో దర్శనానికి సుమారు 4 గంటల సమయం పట్టింది.

## చౌటుప్పల్ ఆలయాలలో కార్తీక పౌర్ణమి శోభ...



చౌటుప్పల్. నవంబర్ 05. క్రైమ్ మిర్రర్: బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా చౌటుప్పల్ పురపాలక కేంద్రం, గ్రామీణ ప్రాంత ఆలయాలలో ఆధ్యాత్మిక కార్తీకశోభ సంతరించుకుంది. బుధవారం తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే స్వామివారికి అభిషేకాలు భక్తులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస దీపోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై.. విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకై రోడ్డు భద్రత లో భాగంగా వెల్దండ మండలంలో శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న రాగాయిపల్లి, పెద్దాపూర్, వెల్దండ కొట్ర గ్రామాలలోని గ్రామపెద్దలు, విశ్రాంత ఉద్యోగులు, యువకులు, స్త్రీలతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపారు. అందులో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ లో బుధవారం వెల్దండ, కుట్ర గ్రామాలలో కొత్తగా ఏర్పాటు చేసిన విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశమై వారికి కమిటీల ప్రాధాన్యతను తెలియజేస్తూ వారు నిర్వర్తించాల్సిన విధుల పట్ల అవగాహన కల్పించారు. కమిటీలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై కోరారు.

**కమిటీ ముఖ్య ఉద్దేశాలు**

1. ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం.
2. రోడ్డు ప్రమాదాల సమయంలో పోలీస్ శాఖతో సమన్వయం చేయడం.
3. రహదారుల నాణ్యత, మరమ్మత్తులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాల సంబంధించిన సమాచారాన్ని అందించడం.




## మాజీ ఎమ్మెల్యే చందర్రావుకు జన్మదిన శుభాకాంక్షలు.

బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు



అనంతగిరి : నవంబర్ 05 (క్రైమ్ మిర్రర్): కోదాడ మాజీ ఎమ్మెల్యే వెన్నెపల్లి చందర్రావు జన్మదిన వేడుకలను బుధవారం అనంతగిరి మండల గ్రామంలోని రామాలయంలో నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలకు బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు పాల్గొని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ నిండు ఆయురారోగ్యాలతో ఇంకా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ అన్నారు. అలాగే స్థానిక అనంతగిరి గ్రామంలో ప్రతి ఏటా జన్మదిన సందర్భంగా రామాలయం నందు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగరి నాగేశ్వరరావు, గవిని విజయ్, గండు లింగయ్య, మారుతి కొండయ్య, నాగరాజు, సైదులు తదితరులు నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వనభోజన మహోత్సవానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ ను ఆహ్వానించిన ఏఎంసీ డాక్టర్ మధు

కూకట్ పల్లి, నవంబర్ 05 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు కమ్మ సంఘాలకు కన్వీనర్ బండి రమేష్ కి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ (స్టేట్ వారెహౌసెస్ చైర్మన్) రాయల్ నాగేశ్వరరావు, బిక్కసారి నాగేశ్వర్ కి మన సంఘ సభ్యులకు ఏ.ఎం.సి డాక్టర్ మధు, పిన్నమనేని రాధాకృష్ణ, నిమ్మగడ్డ తిలక్, కిలారి శ్రీనివాస్ బాబు, గాదెల అనిల్ కుమార్, వేజెండ్ల కిషోర్, కందుల సందీప్ కలిసి డివిజన్ లో జరగబోయే వనభోజనం మహోత్సవముకు ఆహ్వానించారు.



## శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, నవంబర్ 05 (క్రైమ్ మిర్రర్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లోని అపోస్టోలిక్ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ క్రిస్టియన్ ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్స్ అందరిని ఒకే వేదికమీద కలవడం ఆనందంగా ఉందని అన్నారు. విచ్చేసిన పాస్టర్లకు, సమావేశాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, పాస్టర్స్ శామ్యూల్ కోకిల, ఆర్.డి ప్రసాద్, టి.ఆర్.రాజు, ఎమ్. సత్యరాజు, నాగభూషణం, దేవదాస్, శామ్యూల్, ముకేశ్, కమలాకర్, జెర్మయ్య, నూతనబాబు, జాన్ ఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ దేవరాయ కాపు యువసేన విద్యార్థులకు ఆర్థిక సహాయం

అందజేసిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



కూకట్ పల్లి, నవంబర్ 05 (క్రైమ్ మిర్రర్) : శ్రీకృష్ణ దేవరాయ కాపు యువసేన ఆధ్వర్యంలో ఏడిద సుబ్రహ్మణ్యం, మణి దంపతుల కుమారుడు పవనకుమార్, కుమార్తె దీపిక విద్యాభ్యాసం కొరకై 20 వేల రూపాయలు కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతులమీదుగా వారి నివాసం లో అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మట్లాడుతు సేవ దృక్పదం తో ఎస్ కే డి కె యువసేన గత కొని సంవత్సరాలు గా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు యల్. రాజ, గోగిశెట్టి భాస్కర్, బావిశెట్టి గోపి, హెచ్ ఎన్.చైతన్య, జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# శివరాంపల్లి లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**తెల్లవారుజాము నుండి భారీ ఎత్తున భక్తుల సంఖ్య**

**ఆలయ అర్చకులు హరి కీర్తి శివరామ ప్రసాద్ శర్మ**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి పరిధిలోని హనుమాన్ దేవాలయంలో భక్తులు కిటకిటలాడాయి. తెల్లవారుజామున నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరి కీర్తి శివరామ ప్రసాద్ శర్మ విలేకరులతో మాట్లాడుతూ 2002 సంవత్సరంలో పూర్వం నుంచి పురాతనమైనది ఆంజనేయస్వామి ఇక్కడ విరజిల్లుతున్నారని చెప్పుకొచ్చారు. శిథిలావస్థలో ఉన్న గుడిని గ్రామ పెద్దలు ప్రజా పొదుపు సంఘం ప్రజలు కలిసి పునర్మించారు. రాజేంద్రనగర్ సర్కిల్ లోని మొట్టమొదటిగా అయ్యప్ప స్వామి గుడి ప్రతిష్టాపన ఈ ప్రాంతంలోనే జరిగిందని అందువలన ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు దూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి ఇక్కడ అయ్యప్ప మాల ధరిస్తారని చెప్పుకొచ్చారు.. ఈరోజు హనుమాన్ ఆలయంలో చిన్నారులు భరత నాట్యం చేస్తూ వచ్చిన భక్తులను



సంతోషపరచుతూ అలాగే మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## హరీష్ రావును పరామర్శించిన చండూరు మండల బిఆర్ఎస్ నాయకులు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం హరీష్ రావు స్వగృహం లో కలసి పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చండూరు మండలం బిఆర్ఎస్ నాయకులు. పరామర్శించిన వారిలో చిలువేరి నరేష్ , ఎండి.మహమూద్, తిప్పతి కృష్ణయయ్య,సూరం శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రామాచారి, నీలకంఠం వెంకటయ్య,ఆలేటి బిక్షం, చిలువేరు సురేష్, పులికరం లింగస్వామి,గాజుల బోయిన జగన్, అచ్చుత చారి, పర్సనబోయిన మహేష్ ,నీరుడు కృష్ణ, నాగార్జున కోటా చారి, పర్సనబోయిన సైదులు, మండల లింగస్వామ, పర్సనబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీని ఖమ్మం జిల్లా లో బలోపేతం చేస్తాం

**ఖమ్మం టీజేఎస్ జిల్లా కమిటీ**

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ వద్ద గల శ్రీధర్ హోటల్లో తెలంగాణ జన సమితి పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి పార్టీ నిర్మాణ కమిటీ కన్వీనర్ దేశపాక శ్రీనివాస్ కో కన్వీనర్ దారా సత్యం నిర్మాణ కమిటీ సభ్యులు పన్నాల గోపాల్ రెడ్డి యువజన నాయకులు రవి పాల్గొన్నారు.షేక్ నబీ సాహెబ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర నిర్మాణ కమిటీ నుండి హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీ నిర్మాణం మండల కమిటీలు గ్రామ కమిటీలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. రానున్న రోజుల్లో అధికారమే లక్ష్యంగా తెలంగాణ జన సమితి పనిచేస్తుందని తెలంగాణ జన సమితి పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని నిర్మాణ కమిటీ కన్వీనర్ దేశపాక శ్రీనివాస్ ఉమ్మడి జిల్లాల కమిటీకి సూచించారు.రానున్న రోజుల్లో పార్టీ నిర్మాణ దృశ్య జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో పనిచేస్తుందని ఎటువంటి సంబంధం లేకుండా జిల్లా కమిటీ పని చేస్తుందని నిర్మాణ కమిటీ బాధ్యులకు ఖమ్మం జిల్లా కమిటీ తెలపడం జరిగింది. అలాగే మండల నాయకులు కార్యకర్తలు కూడా తమ శక్తి వంచన లేకుండా




పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ సర్దార్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి జింగిపల్లి రవి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు బరగడ దేవదానం ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు రామాచారి టౌన్ నాయకులు దేవుళ్ళ నాగేశ్వరరావు ఆరింపుల లక్ష్మణ్ ఆకారపు కోటేశ్వరరావు సంతోష్ కుమార్ స్పందన టీజేఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజక వృత్తి దారుల సంఘం నూతన కార్యవర్గం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం చిట్యాల మండల అధ్యక్షుడిగా రుద్రారపు పెద్దులు, ప్రధాన కార్యదర్శి



గా ఐతరాజు యాదయ్య లు ఎంపికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చెర్కు పెద్దులు తెలిపారు.చిట్యాల లో మంగళవారం నాడు జరిగిన రజక వృత్తిదారుల మండల మహాసభ లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.మండల కమిటీ నూతన గౌరవ సలహాదారులు గా ఎద్దులపురి క్రిష్ణ,ఆనగంటి ముత్యాలు, గౌరవ అధ్యక్షులు గా దామనూరి కనకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐతరాజు నర్సింహా, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా గోలి మహేష్ లతో పాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు అని తెలిపారు.

# కాంగ్రెస్ అంటేనే కరెంట్ - కరెంట్ అంటేనే కాంగ్రెస్ - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**788 రు.కోట్ల నిధులతో విద్యుత్ సబ్ స్టేషన్ లకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని నజీరాబాద్ తండా వద్ద రూ.788 కోట్ల నిధులతో నిర్మించనున్న సబ్‌స్టేషన్లకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కలిసి కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.అలాగే రూ.24 కోట్ల వ్యయంతో నిర్మించిన 220/132 కేవీ సబ్‌స్టేషన్ను ప్రారంభించారు.ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గం లోని అన్ని మండలాలకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పట్నం మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం పరిగి పట్టణంలోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సభలో పాల్గొని వారు ప్రసంగించారు.చేవెళ్ల మండలం మిర్జాగూడలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాద మృతులకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ %–% పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుడని, ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ప్రజాహిత నేత అని అన్నారు. పరిగి నియోజకవర్గంలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో విద్యుత్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు.పరిగిలో 9 %–% 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 220 కేవీ 400 కేవీ సబ్‌స్టేషన్లు మంజూరు చేయడం జరిగింది.కాంగ్రెస్ అంటేనే కరెంటు%ౌ% కరెంటు అంటేనే కాంగ్రెస్ అని తెలిపారు.రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోందని,దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ?2,830 కోట్లు విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని సూచించారు.వికారాబాద్ జిల్లాలో 1.43 లక్షల నిరుపేద కుటుంబాలకు, పరిగిలో 44,500 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు ?1.6 లక్షల కోట్లు ఖర్చు చేసిందని రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి, ప్రతి ఇంటికి ?5 లక్షల మంజూరు చేశామన్నారు.93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ,ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వైద్యం అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు కల్పించామని వారు తెలిపారు. రాష్ట్రంలో 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఒక్కొక్కటి ?200 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. మన్నెగూడ%–%బీజాపూర్ రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి,అని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎప్పీ నారాయణ రెడ్డి, ట్రాన్స్ సీఎండీ కృష్ణ భాస్కర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం, గంజాయి మత్తులో యువకుల వీరంగం

- మహిళలతో అసభ్య ప్రవర్తన..
- దీంతో రెచ్చిపోతున్న గంజాయి గ్యాంగ్
- వెకిలి సైగలతో ఆవేధనకు గురవుతున్న మహిళలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- వాహనాలు పార్కు చేస్తే ధ్వంసం చేస్తూ బెదిరింపులకు - పాల్పడుతున్నారు

**గండిపేట(క్రైం మిర్రర్):** మద్యం, గంజాయి మత్తులు యువకులు రెచ్చిపోతూ వీరంగం సృష్టిసున్నారు. రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎర్రబోడ కాలనీలో గంజాయి గ్యాంగ్ ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నారు. వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాజేంద్రనగర్ పోలీసులను ఆశ్రయించిన వారు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఆకతాయిలు మరింత రెచ్చిపోయి పోలీసులు కూడా తమను ఏమి చేయలేరు అంటూ దురుసుగా ప్రవహిస్తున్నారు. వివరాల ప్రకారం ఎర్రబొడ బీరప్ప దేవాలయం ప్రాంతంలో కొందరు యువకులు గ్యాంగ్‌లుగా ఏర్పడి గంజాయి, మద్యం సేవిస్తు అర్థరాత్రి, పగలు, సాయంత్రం అనే తేడా లేకుండా వీరంగం సృష్టిస్న్నున్నారు. మహిళలు, యువత ఇబ్బందులు పడుతూ సంతోష పడుతున్నారు. పలువురు మహిళలతో అసభ్య ప్రవర్తన... వెకిలి సైగలతో ఆవేధనకు గురవుతున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో పార్కు చేసిన వాహనాలను ధ్వంసం చేస్తూ ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. మంగళవారం రాత్రి స్థానిక యజమాని తన కారును పార్కు చేశాడు. దీంతో గంజాయి గ్యాంగ్ కారు అద్దాలను ధ్వంసం చేసి ఈ విషయమై ప్రశ్నించిన యజమానితో దురుసుగా ప్రవర్తించడంతో పాటు దాడికి యత్నించారు. నాకు పగలగొట్టాలనిపించింది అందుకే పగలగొట్టాను ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అని బెదిరింపులకు పాల్పడ్డారు. కారు మొత్తం తగలబెడతాను



భయభ్రాంతులకు గురి చేశారు. అడ్డు వచ్చిన వారిపై దాడులకు పాల్పడుతూ హల్‌చల్ చేశారు. ఈ విషయాన్ని రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రోకు ఫోన్ ద్వారా స్థానికులు సమాచారం అందించగా ఆయన ఏమి పట్టనట్లు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసుకొండి అంటూ వింత సమాధానాలు చెబుతున్నారని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల తీరుపై ఎర్రబోడ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంజాయి గ్యాంగ్‌పై కేసులు నమోదు కాకుండా స్థానిక లీడర్లు సముదాయిస్తున్నారని వారి అండదండలు చూసుకోని యువకులు రెచ్చిపోతున్నారని స్థానికులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని ఇలాంటి అగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రపభుత్వ స్థలాలను కాపాడిన హైడ్రాకు మద్దతుగా ర్యాలీ

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కాపాడినందుకు హైడ్రాకు మద్దతుగా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్డబ్ల్యూఏ తరపు నుంచి మణికొండ మర్రిచెట్టు వద్ద ప్లకార్డులు పట్టుకోని ర్యాలీ నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వెస్ట్రన్ ప్లాజా సమీపంలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను, పార్క్ స్థలాలను అన్యాక్రాంతం నుంచి హైడ్రా కాపాడిందని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ అధ్యక్షులు వంశీ తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో అక్రమాలను గుర్తించి హైడ్రా కూల్చివేతలను చేపట్టాలన్నారు. తమవంతు బాధ్యతగా ప్రజలంతా తమతమ ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాల వివరాలను, కబ్జాల పరంపరను హైడ్రా దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీల సభ్యులు పాల్గొన్నారు.




## హైడ్రాకు మద్దతుగా మణికొండ మున్సిపాలిటీ కాలనీల వాసుల మొబైల్ టార్చ్ ర్యాలీ

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవరాం కాలనీ వాసులు మొబైల్ టార్చ్ ర్యాలీ నిర్వహించారు. కాలనీలోని మొత్తం 13,335 చదరపు గజాల ఓపెన్ స్పేస్‌లో ఇప్పటికే 1600 చదరపు గజాల పార్కు భూమిని హైడ్రా రక్షించినందుకు కమిషనర్ రంగనాథ్‌కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే సుమారు 30 ఏళ్లుగా ఆక్రమణలో ఉన్న శ్రీ వెంకటేశ్వర కాలనీ నుంచి వైఎస్‌ఆర్ సెక్రటేరియట్ కాలనీకి కలిపే 60 అడుగుల హైటెన్షన్ రోడ్డును ప్రజలకు తిరిగి అందుబాటులోకి తీసుకురావడంలో హైడ్రా తీసుకున్న చర్యలను కాలనీ వాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ రహదారి పునరుద్ధరణతో కాలనీల మధ్య రాకపోకలు సులభమవడంతో పాటు ప్రజలకు అత్యంత కీలకమైన కనెక్టివిటీ తిరిగి లభించిందన్నారు. ఈ ర్యాలీకి సంఘం అధ్యక్షులు బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి నాయకత్వం వహించగా సామాన్య కార్యదర్శి ఇషాక్, శివశంకర్, లక్ష్మణ, చంద్రమౌళి, విశ్వనాథ్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, కోటేశ్వరరావు, చందు, శేషు, జగదీష్, నితీష్, ఫయిజ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు. స్పెక్ట్రం విల్లాస్ అసోసియేషన్ అధ్యక్షుడు షంషాద్ కాలనీ ప్రజలతో కలిసి నడిచి సౌహార్థం, సామూహిక రక్షణ సంకల్పాన్ని ప్రదర్శించారు. అదే విధంగా వైఎస్‌ఆర్ కాలనీ అధ్యక్షుడు నాగరాజు, సుబ్బారావు అక్కడి సభ్యులు హైటెన్షన్ రోడ్ విముక్తిపై హైడ్రాను హృదయపూర్వకంగా అభినందిస్తూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సభ్యులు సుజాత, సీతాక, ప్రత్యూష, రాజి, లావణ్య, మాధురి, ప్రిజాత, సుప్రియా, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వినతి పత్రం సమర్పించిన పి ఎస్ సి ఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య బ్లాక్ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరికి మున్సిపల్ పరిధిలోని 33/11 కెవి 220/400 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లను శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్కకు పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి కుల్కచర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి మూడు ఎకరాల స్థలం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత గిరిజన బీసీ సంఘాల నాయకుడు తదితరులు పాల్గొన్నారు.ద

## మణికొండ గోల్డెన్ టెంపుల్‌లో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామిని దర్శించుకున్న



## మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా మణికొండ మున్సిపాలిటీలోని శ్రీరాంనగర్ కాలనీలో గల గోల్డెన్ టెంపుల్‌లోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీర్వాదాలు పొందిన రామకృష్ణారెడ్డి, భక్తజనులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రావణ్, గంగాధర్, మాల్యాద్రినాయుడు తదితరులున్నారు.

## మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పూజలు

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పూజలు బుధవారం ఘనంగా జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షులు వొలం యాదగిరి ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ప్రాంతాలకు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు






**గండిపేట(క్రైం మిర్రర్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్‌పేట్ డివిజన్ బూత్ నెంబర్ 24 నుంచి 30 వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను తమ అమూల్యమైన ఓటు బీఆర్ఎస్‌కు వేసి గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ 11న జరగబోయే ప్రతిష్ఠాత్మక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ఓటర్లు చుక్కలు చూపిస్తున్నారని వారి రెండు సంవత్సరాల పాలనలో అవినీతి విలయ తాండవం దుతుందన్నారు. అందుకు బదులుగా ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి దిమ్మ తిరిగే జవాబు చెప్పవలసిన గురుతర బాధ్యత తమపై ఉన్నదని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో తెలియపరుస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్‌రావు, షేక్ ఆరిఫ్, యాలాల కిరణ్, ఎం.బాబురావు, మల్లికార్జున్, రవికుమార్, ఫయాజ్, విగ్నేష్, వాసవి, స్వప్న, అంకమ్మ, రాధిక, పుష్ప, అశోక్, రేఖా, ప్రభు, వెంకటేశ్, రాములు, కృష్ణ, యాదగిరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏనోటా విన్నా కేసీఆర్, కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్‌షో, ఇంటింటి ప్రచారంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అధ్యక్షతన నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్ భారీ మెజార్టీతో విజయం కోసం ఓటర్లను కలుసుకొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎవరిని అడిగిన మాకు చెప్పాల్సిన అవసరం లేదు మేము కేసీఆర్ కారు గుర్తుకే ఓటు వేస్తామని మహిళలు ముక్తకంఠంతో ఎవరు చూసినా ఎవరి నోటా ఇదే మాట అన్నారు. వృద్ధులను అడిగితే మాకు కేసీఆర్ కన్నా కొడుకులాగా ఎవరు అడగకున్నా మాకు పెన్షన్ ఇచ్చిండు మా కోడలికి కేసీఆర్ కిట్టు ఇచ్చిండు మా కుతూరికి కళ్యాణలక్ష్మి రూపంలో 1.16 లక్షలు ఇచ్చిండు, వ్యవసాయానికి రైతుబంధు, ఎరువులు ఇచ్చిండు, మేము అడగకుండానే ఇచ్చి ఇచ్చిండు ఆయన అడగకుండానే కారు గుర్తుకు ఓటు వేస్తామని ప్రతి ఒక్కరూ చెప్పడం జరుగుతుందన్నారు. కేటీఆర్ రోడ్‌షోలో మాత్రం రేవంత్‌రెడ్డి కండ్లు బర్లు కమ్మెల జనం తండోపతండాలుగా వచ్చి ఇంత రాత్రి అయినా సరే వేచి కేటీఆర్ ప్రసంగాన్ని శ్రద్ధగా విని జై కేసీఆర్ జై కేటీఆర్ జై మాగంటి సునీతమ్మ అంటూ నినాదాలు మారుమోగాయన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్‌యాదవ్, ఈర్లపల్లి ప్రవీణ్, కొంపల్లి జగదీష్ నేత, గంజి రాజు నేత, లక్ష్మణ్, వినోద్, సింహాద్రి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారానికి మిర్యాలగూడ యాదవుల భారీ ర్యాలీ



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబర్ 5:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమానికి మిర్యాలగూడ నుంచి యాదవ సంఘాలు భారీగా తరలి వెళ్లాయి. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు రాజీవ్ స్టేడియం నుంచి పట్టణ శివారు దాకా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వందకు పైగా వాహనాల్లో జూబ్లీహిల్స్ వైపు బయలుదేరారు.తొలి అంచనాల ప్రకారం, మిర్యాలగూడ నియోజకవర్గం నలుమూలల నుంచి సుమారు 1,500 మంది యాదవ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచార యాత్రలో పాల్గొంటున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మద్దతు ర్యాలీ నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఈ బృందం అక్కడికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్లు చల్లా నాగమ్మ వెంకన్న, పొదిల వెంకన్న, కట్టెబోయిన రామలింగయ్య యాదవ్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కంచుగట్ల లింగయ్య యాదవ్, జంగ లక్ష్మణ్ యాదవ్, చిలకల మురళి యాదవ్, గాలం వెంకన్న యాదవ్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, సంద్రాల వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి నోము పూజలు చేసిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి నోము పూజల్లో మాజీ కౌన్సిలర్ ఉషారాణి పూజలు చేశారు. అలాగే దీపాలను వెలిగించారు.

# కారు అద్దాలు ధ్వంసం చేసిన ఐదుగురిపై కేసు నమోదు

**గండిపేట(క్రైం మిర్రర్):** అర్ధరాత్రి సమయంలో పార్కు చేసిన కారు అద్దాలను ధ్వంసం చేసిన ఐదుగురు యువకులపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం ఎర్రబోడ ప్రాంతానికి చెందిన బాధితుడు టిఎస్08ఎఫ్ఏ0801 నెంబర్ గల షిఫ్ట్ కారును పార్కు చేశాడు. ఈ నెల 5వ తేదీన తెల్లవారుజామున 1.15 గంటల సమయంలో కె.గోవింద్(21), బి.నరేష్(25), జె.అఖిల్(19), జి.క్రాంతికుమార్(19), శంకర్(20)లు మద్యం సేవించి స్విఫ్ట్ డిజైర్ కారు అద్దాలను పగలగొట్టారని పేర్కొన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మద్యం సేవించి రాళ్లు రువ్వడం ద్వారా కారుకు నష్టం కలిగినట్లు తెలిందన్నారు. నలుగురిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. వారికి డ్రగ్ టెస్ట్ నిర్వహించగా ఫలితాలు నెగెటివ్‌గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## వాంబే కాలనీలో జరిగే ప్రాణప్రతిష్ట మహోత్సవాలకు ఆహ్వాన పత్రం అందజేత

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ వాంబే కాలనీలోని వీరాంజనేయ స్వామి గజస్తంభం, నవగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమాలను ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పి.కార్తీక్‌రెడ్డిలను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో వాంబే కాలనీకి చెందిన ప్రముఖులు, బీఆర్ఎస్ పార్టీ సి.హెచ్.నర్సింహ్మ, హనుమంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, జగన్, శేఖర్, పూర్ణచందర్, మహేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

